

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 11 | మే | 2025 | పేజీలు : 16





# సుందరాంగులొస్తున్నారు...

- ఓరుగల్లులో సందడి చేయనున్న సుందరీమణులు
- కాకతీయ శిల్ప సౌందర్యాలను వీక్షించనున్న అతిథులు
- ఉమ్మడి వరంగల్ ను సందర్శించనున్న సుందరీమణులు
- ఈ నెల 14న రెండు బృందాలుగా 57 మంది రాక
- రామప్ప, వరంగల్ కోట , వేయి స్తంభాల దేవాలయల సందర్శన
- 14న నగరానికి రానున్న సుందరీమణులకు గ్రాండ్ వెల్కమ్







సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మే 10, ప్రపంచ సుందరి (మిస్ వరల్డ్) పోటీలు శనివారం హైదరాబాద్ లో అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఈ పోటీ లో పాల్గొనే సుందరీమణులు తెలంగాణ లో చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ ఆలయాలను సందర్శించనున్నారు. అందులో భాగంగా ఈనెల 14వ తేదిన రామప్ప, వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ కోటను సందరీమణులు సందర్శించను న్నారు. ఈ నేపథ్యంలో అందాల భామల రాక కోసం రామప్ప, వరంగల్ కోట, వేయి స్తంభాల దేవాలయాలు ముస్తాబు చేస్తున్నారు. కాకతీయుల కళా వైభవాన్ని తిలకించే ముద్దు గుమ్మలను మంత్ర ముగ్ధులను చేసేలా జిగేల్ జిగేల్ అనే విధంగా లైట్లు, సౌండ్స్ తదితర ఏర్పాట్ల ను అధికార మిగతా 2లో..

## నగరంపల్లి సొసైటీ కొనుగోలు కేంద్రంలో గోల్ మాల్

- ధాన్యం బస్తాల లెక్కల్లో తప్పులు
- బినామీ పేర్లపై 35 బస్తాల నమోదు... ట్రాక్ షీట్ లలో కొట్టివేతలు
- రైతులు నిలదీయడంతో బయటపడ్డ బాగోతం
- కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతుల ఆగ్రహం
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం



2 లో



5 లో

## శ్రీ భద్రకాళి అమ్మవారికి పూర్ణోత్సవం

చక్రతీర్థోత్సవం, ధ్వజ అవరోహణం, ఘటాభిషేకం , పుష్పయాగంతో ముగిసిన బ్రహ్మోత్సవ వేడుకలు


సూర్య విలేకరులు కావలెను

వరంగల్, హనుమకొండ అర్బన్ పరిధిలో న్యూస్ కంట్రి బ్యూటర్లుగా పని చేయుటకు అసక్తి కల వారిని ఆహ్వానిస్తున్నాం. స్థానిక సమస్యల పట్ల అవగాహన తెలుగు భాషలో ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు అర్హులు.

వరంగల్ అర్బన్ పరిధిలో...

కార్పొరేషన్, ఎనుమాముల మార్కెట్, న్యూ శాయంపేట, వరంగల్ క్రైమ్, ఖిలావరంగల్, కరీమాబాద్, పోచమ్మమైదాన్

హనుమకొండ అర్బన్ పరిధిలో...

మడికొండ, కె.యు., భీమారం, నయీంనగర్, బాలసముద్రం, సుబేదారి, వేలేరు, హనుమకొండ టౌన్.

ఉమ్మడి జిల్లాలో అడ్వర్టైజ్మెంట్ విభాగంలో పని చేయుటకు ఆసక్తి గల వారు కావలెను

బి.పురుషోత్తం
సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్
9885221755

# సుందరాంగులొస్తున్నారు...

## ఆటో ను ఢీకొన్న బొలెరో వాహనం

### ఒకరు మృతి పలువురికి గాయాలు



రాయపర్తి,మే 10(మేజర్ న్యూస్ సూర్య):ఆటో ను బొలెరో వాహనం ఢీ కొట్టడం తో ఓ మహిళా మృతి చెందిన సంఘటన మండలంలో కొలను పల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. మృతులాలి బందువులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొలను పల్లి గ్రామానికి చెందిన మహిళా కూలీలు ఆటో లో జనగామ జిల్లా పాలకుర్తి కి మక్కజొన్న పొట్టు ను తీసే పనికి వెళ్లారు.పనిని ముగించుకొని తిరిగి వస్తుండగా కొలను పల్లి గ్రామ శివారు లో రాయపర్తి నుండి పాలకుర్తి వైపు వస్తున్న బొలెరో వాహనం మహిళలు ప్రయాణిస్తున్న ఆటోను బలంగా ఢీ కొట్టింది.ఈ ఘటనలో గ్రామానికి చెందిన లావుడియా బిచ్చి 35 అన్న మహిళ కు తీవ్ర గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందగా,ముగ్గురు మహిళలు గాయ పడ్డారు.ఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు గాయపడిన వారిని 108 వాహనంలో వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు

## నగరంపల్లి సొసైటీ కొనుగోలు కేంద్రంలో గోల్ మాల్


(MSP)
IKP/PACS/CC COPY
Signature of Contractor / Representative & Ph No. of Driver
(Acknowledgment)

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/గణపురం మే 10 మేజర్ న్యూస్: మండలంలోని నగరంపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన గణపురం సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో గోల్ మాల్ జరిగింది. సీజన్ ప్రారంభంలోనే నిర్వాహకులు తమ చేతివాటం చూపించారు. ఈనెల 4, 6, తేదీల్లో గణపురం మండల కేంద్రంలోని ఓ రైస్ మిల్లు కు పంపిన లారీల్లో ఈ గోల్ మాల్ జరిగింది. ఒక లారీలో 680 బస్తాలు మరొక లారీలో 685 బస్తాలను లోడ్ చేసి ట్రక్ షీట్ లో మొత్తం బస్తాల వివరాలు కూడా నమోదు చేశారు. కానీ రెండు లారీల్లో కలిపి 35 బస్తాలు షాటేజీ చూపించారు. నగరంపల్లి కి చెందిన మరొక రైతు పేరున నమోదు చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సదరు రైతులు రైస్ మిల్లు యజమానితోపాటు కొనుగోలు కేంద్రం నిర్వాహకులను నిలదీయడంతో మొత్తం విషయం బయటపడింది. అదేవిధంగా ముందుగా రాసిన ట్రక్ షీట్లను కూడా కొట్టి వేసి రైతులను ఒప్పించే ప్రయత్నం చేశారు. కొనుగోలు కేంద్రం ప్రారంభంలోనే రెండు లారీల్లో 35 బస్తాలు మాయం చేసి మరో రైతు పేరున నమోదు చేయడంతో మండల వ్యాప్తంగా ఈ విషయం సంచలనం రేపింది ఎమ్మెల్యే సొంత మండలంలోనే ఈ పరిస్థితి కొనసాగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కూడా ఇంత జరుగుతున్నా స్పందించడం లేదనే ఆరోపణలు వినవస్తున్నాయి.


LAXMI GANAPATHI INDUSTRIES
GHANPUR (V&M), JAYASHANKAR (Dist),
BHUPALAPALLY, - TS - 506345. Phone: 9866921101

Ticket No : 4024
Vehicle No : TS 05 UC 8739
Material : Paddy 685
Supplier : PPC NAGARAMPALLY

| | | | | |
|---|---|---|---|---|
| Gross Wt | 37420 | Kg | Date : 05-May-2025 | Time : 6:49:14 PM |
| Tare Wt | 10165 | Kg | Date : 06-May-2025 | Time : 9:40:47 PM |
| Net Wt | 27255 | Kg | | |

Weighed on Essae Electronic Weigh Bridge 06-05-2025:21:40:52



మొదటి పేజీ తరువాయి..

యంత్రాంగం చేస్తుంది. రాంపూర్ నుండి వరంగల్ కోట వరకు రూట్ సర్వే నిర్వహించారు. శానిటేషన్, కుడా, ఇంజనీరింగ్ , టౌన్ ప్లానింగ్ , హార్టి కల్చర్ తదితర శాఖలు సమన్వయంతో పనులు ప్రారంభించారు. పర్యాటక ప్రాంతాల్లో శుభ్రత, వీధి దీపాలు, పచ్చదనం, సౌకర్యవంతమైన వాహన రాకపోకలపై ప్రత్యేక దృష్టి సారించారు. అదేవిధంగా ప్రపంచంలోని 35 దేశాల నుంచి రామప్పకు వస్తున్న సుందరీమణుల కోసం ములుగు జిల్లా అటవీ శాఖ అధికారులు వెదురు కర్రలతో చేయించిన (హ్యాండ్ మేడ్) బహుమతులు సిద్ధం చేస్తున్నారు. తెలంగాణ ఖ్యాతాని గ్లోబల్ లెవల్ లో మారుమోగేలా బహుమతులు సిద్ధం చేయించారు. మధ్య ప్రదేశ్ నుంచి ఇద్దరు ట్రైనర్లను పిలిపించి జంగాల పల్లి గ్రామంలోని 30 మంది మహిళలకు శిక్షణ ఇప్పించి వెదురు కర్రతో వివిధ రకాల బొమ్మలను తయారు చేయించారు. ఈ బొమ్మల తయారికి తా డ్వాయి మండలం నుంచి వెదురు కర్ర తెప్పించారు. ఎంతో నైపుణ్యంతో మహిళలు తయార చేసిన బహుమతులను వారికి అందించనున్నట్లు అధి కారులుతెలిపారు. అంతేకాకుండా తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

### పర్యాటక చరిత్రలో ఇదొక ప్రత్యేక దినం...

కాకతీయుల గడ్డ పై ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే సుందరీమణులు సందడి చేయనున్నారు. ఈ నెల 14న యునెస్కో గుర్తింపు పొందిన



రామప్ప, వేయి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్ ను సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో పర్యాటక చరిత్రలో ఇదొక ప్రత్యేక దినంగా భావిస్తున్నారు. మొత్తం 57 మంది రెండు బృందాలుగా రానున్నారు. 35 మందితో కూడిన ఓ బృందం హైదరాబాద్ లో మధ్యాహ్నం 2 గంటలకు బయలు దేరి రామప్పకు వెళ్ల నుంది. 22 మంది సభ్యులు మరో బృందం ఆదే సమ యానికి బయలు దేరి వరంగల్ హరిత కాకతీయకు చేరుకుంటుంది. వీరికి ఘన స్వాగతం పలకడం పర్యాటక ప్రదేశాలు, ఆలయాలను చూపించడం , కాకతీయ రాజుల పరిపాలన , కళా సంపద, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని వివరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.వేయి స్తంభాల దేవాలయాన్ని సందర్శించిన అనంతరం వంగల్ కోట కు చేరు కొని కాకతీయుల కళా వైభవాన్ని తిలకిస్తారు. రాష్ట్ర చిహ్నంలో ఉన్న కాకతీయ తోరణం తో పాటు అక్కడ ఉన్న శిల్పా సంపదను పరిశీ లిస్తారు. కొద్ది సేపు విద్యార్థినులతో ముచ్చటిస్తారు. ఆయాదేశాలకు చెందిన సుందరీమణులు నచ్చే, మెచ్చే వంటకాలను కూడా ప్రభుత్వం తరుపున సిద్ధం చేస్తున్నారు. హనుమకొండ హరిత కాకతీయకు చేరుకునే 22 మంది సుందరీమణులు, వారి వెంట వచ్చే వారికి రూమ్ లు కేటా యించారు. వీరికి మూడంచెల భద్రత లో భాగంగా ఒక్క హరిత కాకతీయ హోటల్ ప్రాంగణంలో సుమారు ఐదు వందల మందికి పైగా భద్రతా సిబ్బందిని కేటాయించినున్నట్లు సమాచారం. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, ఇతర పర్యాటక ప్రాంతాల్లో మిస్ వరల్ పోటీ దారులు సందర్శించడం వల్ల మన పర్యాటక ప్రాంతాలు ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించడం ఖాయమని దీని వల్ల విదేశీ పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని పర్యాటక ప్రాంతాల్లో , హరిత కాకతీయ లో పూర్తి స్థాయి అతిథ్య ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నారు.

### నిఘా నీడలో...

ఓరుగల్లుకు వస్తున్న సుందరీమణుల కోసం ప్రభుత్వం మూడంచెల భద్రత ఏర్పాట్లు చేస్తుంది. వరంగల్ ట్రైసిటి తో పాటు రామప్ప లో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలను వారి పర్యటన ముగిసే వరకు హైదరాబాద్ లోని ఇంటి గ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షించేలా అనుసంధానం చేస్తున్నారు. రామప్ప శిల్ప వైభవాన్ని తిలకించేందుకు వస్తున్న సుందరీమణులకు భద్రత పై ఇప్పటికే పోలీసులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. రామ ప్పకు రానున్న 22 మంది మిస్ వరల్ పోటీ దారులకు వెయ్యి మంది పోలీసులతో భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. వరంగల్ కోట లో పర్యటించే 35 మంది సుందరీమణుల కోసం 800 మంది పోలీసులు, హరిత హోటల్ వద్ద 250 మంది తో భారీ భద్రత ఏర్పాట్లు చేసు న్నారు. అంతేకాకుండా హైదరాబాద్ నుంచి ప్రత్యేక కమాండోలతో సుందరీమణులకు రక్షణ కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నగరంలో ఇప్పటికే 45 వేల సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేయగా , జీడబ్ల్యూఎంసి ఆధ్వర్యంలో 750కి పైగా సీసీ కెమెరాలు ఉన్నాయి. రామప్పలో ఇప్పటికే ఉన్న వాటి తో కలిపి 70 కి పైగా సీసీ కెమె రాలు ఏర్పాట్లు చేశారు. వీటన్నింటిని కూడా హైదరాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వీరితో పాటు స్పెషల్ బ్రాంచ్ పోలీసులు, ఇంటెలిజెన్స్ బృందాలు ఎప్పటి కప్పుడు భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రామప్ప , వేయ స్తంభాల దేవాలయం, వరంగల్ కోట లోను పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.





# కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలి

### అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

జనగామ అర్బన్, మే 10, మేజర్ న్యూస్ సూర్య: రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. శనివారం రఘునాథ్ పల్లి మండలం కిలా షాపూర్, జాఫర్ గూడెం, అశ్వరావు పల్లి, వెల్ది, గోవర్ధనగిరి లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి కొనుగోలు కు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించారు ఈ





సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంకు తేమశాతం రాగానే కొనుగోలు ప్రక్రియ మొదలవ్వాలని తెలిపారు. ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని సరిపడా టార్పాలిన్ లను, గన్ని సంచులను అందుబాటులో ఉంచుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు కొనుగోలు చేసిన ధాన్యానికి అనుగుణంగా లారీలను ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు కార్యక్రమంలో మార్కెటింగ్,సివిల్ సప్లై అధికారులు, మండల తహసీల్దార్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల ప్రచారాలను నమ్మొద్దు

### ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్




హసన్పర్తి, మే 10, మేజర్ న్యూస్ సూర్య: ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్త కొత్త కొటేషన్ లతో రంగు రంగు ప్లెక్సీ లతో పెద్ద పెద్ద హోల్డింగ్ లతో ఆకర్శించేలా ప్రైవేట్ విద్య సంస్థల మాయ ప్రచారాలను నమ్మి విద్యార్థులు మరియు తల్లిదండ్రులు మోసపోవద్దని ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ గ్రందాలయం దగ్గర మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లాలో కనీస వసతులు పరిమిషన్ లేకున్న కానీ ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్స్ తీసుకుంటున్న కానీ జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించక పోవడం చాలా బాధాకరం అని అన్నారు పుట్టగొడుగుల్లగా పుట్టుకొస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలను కట్టడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని మంద నరేష్ అన్నారు కొత్త కొత్త కోర్సలతో విద్యార్థుల తల్లిదండ్రులనీ ఆకర్శించి ప్రైవేట్ యాజమాన్యాలు అడ్మిషన్స్ చేయించుకొని తీరా తిరిగి చుస్తే ఆయా విద్యాసంస్థలలో అంతా డోళ్ళ అనేలా ఉన్నాయని విద్యార్థులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా ఇష్టరాజ్యాంగ విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ ఇరుకు గదుల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను వేదిస్తున్న యాజమాన్యల మీద చర్యలు తీసుకోవాలని మంద నరేష్ అన్నారు. లక్షల్లో ఫీజులు తీసుకుంటా విద్యార్థులకు చదువు చెప్పకపోవడంతో చాలా మంది విద్యార్థులలో జూనియర్ కాలేజీలో ఫెయిల్ కావడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తూ అనుమతులు లేకుండా విద్యాసంస్థలను నడుపుతున్న ప్రైవేట్ యాజమాన్యాల మీద చర్యలు తీసుకొని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోక పోతే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని మంద నరేష్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఏభి ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్ కెయూ అధ్యక్షులు దూడపాక నరేందర్ ఏభిఎస్ఎఫ్ నాయకులు ఇప్ప భరత్ భద్రన్న రమేష్ సాయి కిరణ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయాలి

### బొట్ల చక్రపాణి పిలుపు

కమలాపూర్ మే 10 మేజర్ న్యూస్ సూర్య : ఐకెపి హమాలీలకు తాడికట్టు మామూలు ఇచ్చి రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే నేరుగా ఒక బస్తా కు 70 రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14 న హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో జిల్లాలోని హమాలీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని హన్మకొండ జిల్లా ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. శనివారం కమలాపూర్ మండల కేంద్రంలోని ఐకెపి హమాలీలను కలిసి ధర్నా కరపత్రాలు అందజేస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి లో పనిచేస్తున్న హమాలీల కు కనీస సౌకర్యాలు లేకుండా పనిచేస్తున్నారని అలాగే వీరికి తాడుకట్టు మామూలు ఇవ్వడం లేదన్నారు.



రైతుల నుండి బిల్లులు తీసుకోవాలని ప్రభుత్వం చెప్పడం ద్వారా రైతులకు హమాలీలకు అగ్రిమెంట్ల వద్ద గొడవలు జరుగుతున్నాయని అన్నారు. రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే బస్తా కు 70 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం హమాలీల కు గుర్తింపు కార్డులు సంవత్సరానికి రెండు జతల బట్టలు ప్రమాద బీమా సౌకర్యం, ఈఎస్ఐ, పిఎఫ్ ఇవ్వాలని 50 సంవత్సరాలు



పైబడిన హమాలీలకు 9 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలి కార్మికులకు హెల్పర్ బోర్డు ఏర్పాటు చేసి హమాలిలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన ప్రభుత్వం ను కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 14 న జరిగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎదుట జరిగే ధర్నా లో హమాలి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ మండల నాయకులు తిరుపతి,సుదర్శన్, రవి, అనిల్ సుదర్శన్, విజేందర్, ఐలయ్య, రాజు, పోషాలు, సతీష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, మే 10, మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 12 సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు.పరిపాలన పరమైన కారణాల వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.





## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, మే 10, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో భారత సైనికులు యుద్ధంలో గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం



కాజీపేట మే 10 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట లోని జూబ్లీ మార్కెట్ లో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో మన భారత వీర సైనికులు యుద్ధంలో గెలవాలని ఉగ్రవాదాన్ని అణిచివేయాలని కోరుకుంటూ సకల దేవత ఆశీర్వచనాలు భారత వీర సైనికులకు మీద ఉండాలని కోరుకుంటూ మన్య సూక్తం విధానంలో ప్రత్యేక అభిషేకం చేయించడం జరిగింది. దేవాలయ శాఖ విజ్ఞప్తి మేరకు తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మోతుకూరి రామేశ్వర రావు పిలుపుమేరకు దేవాలయములలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు పూజారి జాగర్లపూడి శ్రీనివాస్ శర్మ మరియు దేవాలయ కమిటీ సభ్యులు, హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# భూములు అందజేసిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ ,మే 10, మేజర్ న్యూస్ సూర్య: ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూములు అందజేసిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలసి ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటలో భూముల అందజేసిన రైతులకు నష్టపరిహారం చెల్లింపు పురోగతి, దామెర చెరువు సుందరీకరణ, పైడిపల్లి లో స్పోర్ట్ సిటీ ఏర్పాటు, నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ అభివృద్ధి తదితర అంశాలపై అధికారుల తో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్లోని నాయుడు పెట్రోల్ పంప్ నుండి ఏనుమాముల మార్కెట్ వరకు వయా తిమ్మాపూర్ 13 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించి రైతులు అందించిన భూములకు ఇంకను పెండింగ్ లో ఉన్న పరిహారాన్ని ఖిలా వరంగల్, ఉర్సు, ఏనుమాముల ప్రాంత రైతులకు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కుడా ఆధ్వర్యంలోదామెర చెరువును సుందరీకరణ, అభివృద్ధి చేయనున్న దృష్ట్యా చెరువు ను ఇరిగేషన్ శాఖ నుండి కుడాకు బదలాయింపుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పైడిపల్లి లో వాటర్ స్పోరట్స్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించుటకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న డయాలసిస్ సెంటర్ ను మరింత అభివృద్ధి చేయుటకు గాను ప్రతిపాదనలు సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి కూడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్, ఆసుపత్రి పర్యవేక్షకులు మోహన్ దాస్, తహశీల్దార్లు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి




### సిఐటియు జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్

### మండల కన్వీనర్ టి.బ్రహ్మచారి

గీసుకొండ మే10 మేజర్ న్యూస్ (సూర్య)ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలన్నారు.45వ లేబర్ సదస్సు సిఫారసు మేరకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు.గతంలో రైతాంగానికి లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కిన కేంద్రం స్వామినాథన్ కమిషన్ సూచించినట్లు సమగ్ర ఉత్పత్తి ఖర్చు సి-2కు 50 శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయించాలన్నారు. వ్యవసాయేత్పత్తుల సేకరణ కొనసాగాలన్నారు. ఉపాధి హామీ పథకంలో 200 రోజుల పనిదినాలను పెంచి, రోజు కూలి రూ.600 ఇవ్వాలన్నారు.వ్యవసాయ కార్మికులకు కనీస పెన్షన్ పెంచాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు దుబాయ్ రాజు,దేవయ్య, చిన్నగారి ప్రకాష్,సదానందం,ఐలయ్య, పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మ వారికి చూర్ణోత్సవం

## చక్రతీర్థోత్సవం, ధ్వజ అవరోహణం, ఘటాభిషేకం, పుష్పయాగంతో ముగిసిన బ్రహ్మోత్సవ వేడుకలు

హనుమకొండ , మే 10, మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళి అమ్మ వారికి శనివారం చూర్ణో త్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీ భద్రకాళి దేవస్థానం లో శ్రీభద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు శనివారం నాటికి పదకొండు రోజులుకు చేరుకున్నాయి. శనివారం ఉదయం 4 గంటలకు అమ్మ వారికి నిత్యాహ్నికం పూర్తి చేసిన తరువాత స్నపన విధి విశేష పూజాదికములు నిర్వహించి అమ్మ వారికి చూర్ణోత్సవం జరిపారు. సువాసినీమ ణులుఅందరూ కలిసి జరిపిన చూర్ణోత్స వం కన్నుల పండుగగా నిర్వహిం చారు. గత పదకొండు రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహిం పబడుతున్న శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు శనివారం చక్రతీర్థోత్సవం , ధ్వజ అవరోహణం, ఘటాభిషేకం పుష్పయాగంతో సుసంపన్నమయ్యా యని ఆలయ అర్చకులు తెలిపారు.














# ఆ పొదలతో ఆపద... తొలిగించండి మహాప్రభో



మల్హార్ మే10 మేజర్ న్యూస్ సూర్య : రోడ్డుకు అడ్డంగా తుమ్మ చెట్లు ఏపుగా రోడ్డుకు అడ్డంగా పెరిగి వాహన దారులకు రోడ్డు కనిపించకుండా ప్రమాదకరంగా మారి ఆ పోదలతో ఆపద పొంచి ఉందని స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన పెద్ద తాడిచెర్ల నుండి ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారిలో అలాగే పెద్దమ్మ గుడి నుండి బిసి కాలనీకి వెళ్లే మార్గంలో తుమ్మ చెట్ల పొదలు పెరిగి రోడ్డుకు అడ్డంగా మారాయి. దీంతో ఆ రొడ్డు గుండా కాలినడకన నడవడానికి కాలనీ వాసులు నరకయాతన పడుతున్నారు. ఇక వాహన దారులైతే అరచేతిలో పెట్టుకొని ప్రయాణాన్ని సాగించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొంటున్నారు. గత కొద్ది రోజులుగా ఈ రోడ్డు కు అడ్డంగా ఉన్న తుమ్మ పొదలను తొలగించి బాగు చేసే నాథుడే కరువయ్యారని తాడిచెర్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు రహదారికి అడ్డంగా ఉన్న ముల్ల పొదలను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎన్టీఆర్, పివి పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం




హనుమకొండ, మే 10 , మేజర్ న్యూస్ సూర్య: తెలుగు వెలుగు సాహితీ వేదిక,తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికారడ్స్ సంయుక్త నిర్వ హణలోతెలుగువారు గర్విం చదగిన మహానటుడు విశ్వవి ఖ్యాత నటరత్న పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామా రావు,సాహితీవేత్త బహుభాషా కోవిదుడు తెలుగు తేజం మాజీ ప్రధాని భారత రత్న పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఎన్టీఆర్,పివి నరసింహారావు పురస్కా రాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్,జాతీయ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మండలి లక్ష్మణ బాబులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బుద్ధ పూర్ణిమ,ఐరావతం, మహానంది,నటరాజ,భారత కీర్తి కిరీటి,నాట్య మయూరి పురస్కా రాలను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. పురస్కారాలకు గాను ఈవెంట్ ఆర్గనైజర్,ఈవెంట్ మేనేజర్, డాన్స్ మాస్టర్లు, యాంకర్లు, సాహిత్యం,రచన,కవులు ,కళాకారులు,సంగీతం, నృత్యం, భరతనాట్యం ,కూచిపూడి, కోలాటం ,చిత్రలేఖనం, శిల్పి,నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య,వైద్యం, ఇంద్రజాలం, ముకాభినయం,హరికథ,ఒగ్గ కథ,బుర్రకథ,రంగస్థల కళాకారులు, వాస్తు, జ్యోతిష్యం, భక్తి, పురోహితం, యోగా, క్రీడా,సామాజిక సేవా,షార్ట్ ఫిలిం,పర్యావరణ పరిరక్షణ,సైన్స్ అండ్ టెక్నాలజీ, డోలక్ ,హార్మోనియం,భజన కళా,వ్యవసాయం ,కరాటే,మ్యాజిక్,టీవీ నాటక కళాకారులు,యువజన,మహిళ సంఘాలు, ఉపాధ్యాయ,ఉద్యోగ,విద్యార్థి,గ్రామీణ అభివృద్ధి తదితర రంగాలలో కృషి చేస్తున్న ప్రతిభావంతులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు మే 15 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జూన్ 15న హైదరాబాదులో జరుగుతుందన్నారు.పూర్తి వివరాలకు 9494400158, 9100174351 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తగు సూచనలు చేసిన తహసిల్దార్ నాగరాజు



నర్సింహులపేట మే 10 సూర్యా మేజర్ న్యూస్. వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తగు సూచనలు చేసిన తహసిల్దార్ నాగరాజు. శనివారం మండలంలోని పెద్దనాగారం పీపీసీ సెంటర్ నీ విజిట్ చేయడమైనది మరియు సెంటర్ ఇంచార్జీ లకు కొనుగోలు చేసిన వడ్లను త్వరగా సంబంధిత రైస్ మిల్లులకు షిఫ్ట్ చేయాలని సూచించారు. అవసరమైన చోట ట్రాక్టర్లను పెట్టి షిఫ్ట్ చేయాలని ఆదేశించారు. వర్షాలు వచ్చే సూచనలు ఉన్నందున రైతు లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సకాలంలో కొనుగోలు చెయ్యాలని ఆయన అన్నారు. వడ్ల కుప్పల దగ్గర తార్బాల్లు అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు. పెదనాగారంలోని శేషయ్య రైస్ మిల్లును తనిఖీ చేసి వడ్లు త్వరగా దిగుమతి చేసుకోవాలని ఆదేశాలిచ్చారు.



# మిషన్ శక్తి తో మహిళల సాధికారికత, బాలికల భద్రతకు భరోసా

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మే 10, మేజర్ న్యూస్ సూర్య: మిషన్ శక్తి ద్వారా జిల్లాలోని బాల,బాలికలకు భద్రత, భరోసా కల్పించడంతోపాటు మహిళల సాధికారత కోసం వివిధ అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శనివారం ఒక తెలిపారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ శాఖ ద్వారా మహిళలు సామాజిక,ఆర్థిక సాధికారతను ప్రోత్సహించడం కోసం క్షేత్రస్థాయిలో మహిళా చైతన్యానికి జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 395 అవగాహన కార్యక్రమాలను చేపట్టి తద్వారా జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, గ్రామ సమాఖ్య సభ్యులకు గాను మొత్తం 31,247 మందికి మహిళా సాధికారతకు కావల్సిన అన్ని ప్రభుత్వ పథకాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించామన్నారు .అలాగే బాల బాలికల






సంరక్షణ, అభివృద్ధి, రక్షణ కోసం వివిధ చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు బాలికలు ఉపయోగించిన శానిటరీ నాప్కిన్స్ ని చెత్త డబ్బాల్లో వేయటం వల్ల నాప్కిన్లోని ప్రమాదకరమైన రసాయనాల కారణంగా ఆరోగ్య సంబంధిత సమస్యలు తలెత్తకుండ ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలికల కోసం ఇన్సినరేటర్ల ను జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారిణి, జిల్లా హబ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ నిర్వహించిన బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమం కింద జిల్లాలోని 12 కేజీబీవీలు, మోడల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, సాంఘీక సంక్షేమ కళాశాలలు, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, ఎస్టీ డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల కోసం రుతుక్రమ సంరక్షణకు శానిటరీ నాప్కిన్ లను దహనం చేసే ఇన్సినరేటర్ లను ఏర్పాటు చేసామన్నారు .అంతే కాకుండా బాలికల భద్రత, రక్షణ, రుతుచక్ర పరిశుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం, తదితర అంశాల పైన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యంత జాగ్రత్తగా వీటిని ఏర్పాటు చేయడం వల్ల ఎంతో మంది విద్యార్థినులకు ప్రయోజనం చేకూరిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.






### తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి



తొర్రూర్ మే 10 మేజర్ న్యూస్ (సూర్య) : సుమారు వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడిన కంటయపాలెం గ్రామానికి చెందిన గీత కార్మికుడు పల్లె యాకన్న వయసు 48 సంవత్సరాలు, శనివారం, సుమారు ఐదు గంటల ప్రాంతంలో హాస్పిటల్లో తుది శ్వాస విడిచారు. ఇతనికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉండగా, పెద్దమ్మాయి పెళ్లయిందని, చిన్నమ్మాయి చదువుకుంటున్నట్టు స్థానికులు తెలిపారు. గ్రామంలో ఈ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడంతో, కుటుంబీకులు బంధుమిత్రులు శోకసముద్రంలో మునిగారు. పేద కుటుంబానికి, ప్రభుత్వ పరంగా సహాయం అందించి ఆ కుటుంబానికి, అండగా ఉండాలని, స్థానికులు కోరుతున్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ

### రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య

తాడ్వాయి మే10మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ఇటీవల వేరు వేరుగా చనిపోయిన మృతుల కుటుంబాలకు దశ దిన కర్మలకు ఆర్థిక సహాయంగా ఇరవై వేల రూపాయలు అందించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య శనివారం కాల్వపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుర్రి సమ్మయ్య నాన్న సీనియర్ నాయకులు పుర్రి కన్నయ్య (55) ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి దశ దిన కర్మకు ఆర్థిక సాయంగా పది వేల రూపాయలు, వెంగ్లాపూర్ గ్రామానికి చెందిన తెల్లం పుల్లయ్య - శశిరేఖ, కుమార్తె ప్రియాంక ( 22) ఇటీవల ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి 50కేజీల బియ్యం , పదివేలరూపాయలు మృతుల కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర ,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నేపాల్ రావు ,బీసీ సెల్ మండల అధ్యక్షులు యాషాడపు మల్లయ్య ,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు భుశబోయిన రవి కుమార్ ,కొప్పుల కార్తీక్,పీరిల శ్రావణ్ ,మండల నాయకులు బండారి చంద్రయ్య ,వెంగ్లపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు చింత ఎర్రయ్య,రవీందర్ రెడ్డి,సోమ నర్సయ్య ,దేవందర్ రెడ్డి,ఎండీ ఉస్మాన్,చింత రామనాధం,అల్లెం వెంకన్న ,శ్రీను,వాసం భిక్షపతి,సోషల్ మీడియా మండల ఇన్చార్జి గజ్జల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 20న కార్మికులు తలపెట్టిన

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

### కార్మికుల సమ్మె పోస్టర్ విడుదల

తొర్రూర్ మే 10 మేజర్ న్యూస్ (సూర్య): కార్మిక వర్గం తమ హక్కుల కోసం మే 20న జరప తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలనీ ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా (టి యు సి ఐ ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. శనివారం సార్వత్రిక సమ్మె పోస్టర్ తొర్రూర్ సంఘం కార్యాలయంలో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రతి కార్మికుడిని పర్మినెంట్ చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పెరిగిన జనాభాకు అనుగుణంగా సిబ్బంది సంఖ్య పెంచాలని గ్రామీణ ప్రాంతాలలో రైతాంగం వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తదితర డిమాండ్స్ పై కార్మిక వర్గం రైతాంగం వ్యవసాయ కూలీలు ప్రజలు పెద్ద ఎత్తున మే20 నిరసన ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. మోడీ సర్కార్ తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్ల వల్ల దేశంలోని కోట్లాదిమంది కార్మికులు కట్టుబానిసలుగా మారే ప్రమాదం ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకొగా జాతీయ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి కార్మిక సంఘాలు లేవనేత్తిన 17 డిమాండ్స్ ను యుద్ధ ప్రాతిపదికల చర్చించి పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లాలో కార్మికులు ప్రతి చోటుకు పోయి అసంఘటిత కార్మిక వర్గానికి సమ్మయొక్క ప్రాధాన్యతను ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను కులంకషంగా అర్థం చేయించే పనిని చేపట్టాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టియూసిఐ



తోరూర్ ఏరియా కమిటీ అధ్యక్ష కార్యదర్శుల శ్రీరాౌ పుల్లయ్య, ఎండి షరీఫ్ ఏరియా కమిటీ నాయకులు అరవపల్లి వెంకన్న, గుండాల సోమనరసయ్య, వడ్లకొండ లచ్చయ్య, పాడియాబీకు మాచర్ల మురళి లక్ష్మి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అడవుల సంరక్షణ అందరి బాధ్యత



### అటవీ సంరక్షణ పై ఉపాధి కూలీలకు అవగాహన కల్పించిన సెక్షన్ అధికారి గొడుగు లక్ష్మన్

మల్హర్, మే10 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని మల్లారం గ్రామ అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశంలో మల్లారం సెక్షన్ అధికారి గొడుగు లక్ష్మన్ కూలీలకు అడవుల సంరక్షణ పై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. బీడీలు, అగ్గిపెట్టెలను అటవీ ప్రాంతాల్లోకి తీసుకెళ్లి నిర్లక్ష్యంగా పారవేయరాదని సూచించారు. విలువైన వృక్ష సంపద మానవ మనుగడకు ఎంతో అవసరం అని అడవిలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలిసిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమం బీట్ అధికారులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అంబేద్కర్ సంఘాల కమిటీలను పూర్తి చేయాలి

చిట్యాల, మే 10 మేజర్ న్యూ స్: మండలంలోని పలు గ్రామాల్లో ఈ నెల 31 వరకు అంబేద్కర్ యువజన సంఘాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో మల్లయ్య మాట్లాడుతూ అంబేద్కర్ తో పాటు మహనీ యుల ఆశయాలను సిద్ధాంతాలను భావ



జాలాన్ని ముందుకు తీసుకెళ్లాలని గ్రామాల్లో ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మే నెల 31 వరకు అన్ని గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాలను పూర్తి చెయ్యాలని మండల కమిటీ భాద్యతలు తీసుకుని గ్రామ కమిటీలు పూర్తి చెయ్యాలన్నారు.

### పత్రిక ఎడిటర్ ను వేధించడం దుర్మార్గమైన చర్య

#### ఆర్ ఎస్ పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్



వర్ధన్నపేట మే 10. మేజర్ న్యూస్ సూర్య: సాక్షి దినపత్రిక సంపాదకుడు ధనంజయ రెడ్డి పై వేధింపులు దుర్మార్గమైన చర్య అని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ అన్నారు. శని వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయ వాడలోని సాక్షి దినపత్రిక సంపాదకుడు ఆర్ ధనం జయ రెడ్డి నివాసంలో ఆంధ్ర ప్రదేశ్ పోలీసులు ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా సోదాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు. ఏదో కేసు పేరుతో నేరుగా సంపాదకుడి నివాసం లోకి ప్రవేశించి సోదాలు జరపడం అన్యాయమని అన్నారు. ఇది పత్రిక స్వేచ్ఛను హరించడమేనని స్పష్టం చేశారు. పత్రికలో ఏమైనా ప్రభుత్వ వ్యతిరేకత వార్తలు వస్తే ఖండించవచ్చునని అలా కాకుండా భయబ్రాంతుల్ని చేసేలా ముక్కుమ్మడిగా పోలీసులు ఇంట్లో సోదాలు చేయడమేమిటని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి చర్యలను మానుకోవాలని కోరారు రాజకీయ ప్రేరేపిత చర్యలతో పోలీసులు ఇలా చేయడం పద్ధతి కాదని హితువు పలికారు. పత్రిక స్వేచ్ఛను కాపాడాలని ప్రజాస్వామ్యానికి మూలము విమర్శ కాబట్టి దానిని సరైన పద్ధతిలో అర్థం చేసుకోవలసిన అవసరం ఉందని అన్నాడు. ఇప్పటికైనా పత్రిక స్వేచ్ఛను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

### యువత ముందుకు రండి దేశ సేవలో భాగస్వాములవ్వండి : జయరాజ్ జి



కాజీపేట మే 10 మెజర్ న్యూస్ (సూర్య): కాజీపేట మండల పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సామాజికవేత్త, సైకిల్లిస్ట్, రక్త దాత, జి జయరాజ్ భారత్-పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో యువతరా నికి తనదైన శైలిలో మన భారత దేశ సైని కులు మనకోసం ప్రాణాలను లెక్కచేయ కుండా పోరాడుతున్నారని. యువకులు అందరూ రక్తదానం చేసి సైనికులకు మరియు అవసరమైన వారికి రక్తాన్ని దానం చేయాలని, ఇప్పుడే ముందడుగు వేసి, బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించి భారత సైనికులకు అత్యవసర సమయంలో అవసరమైన రక్తాన్ని అందించే సామాజిక స్ఫూర్తిని పెంచే గొప్ప కార్యక్రమం యువతకు దేశ సేవలో భాగస్వామ్యం అయ్యే అవకాశం సద్వినియోగం చేసుకొని అందరూ కలిసి రక్తదానం క్యాంపులు ఏర్పాటు చేసుకుని, కాలేజి, యూత్ గ్రూప్, ప్రాంతీయ సంఘాలు కలిసి ముందడుగు వేసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని, యువత బ్లడ్ క్యాంపులు నిర్వహించి దేశానికి అత్యుత్తమతమైన సేవలను అందించాలని, మీ మీ స్నేహితులను ప్రోత్సహించండి ముఖ్యంగా చేర్చండి మనం భారతీయ సైనికులకు మద్దతుగా నిలవండి రక్తదానం చేయండి అని యువతరానికి పిలుపునిచ్చిన జి జయరాజు.

# భూభారతి చట్టం రైతులకు చుట్టం





## జిల్లా కలెక్టర్ సత్య శారద

వర్ధన్నపేట మే 10. మేజర్ న్యూస్ సూర్య: భూభారత్ చట్టం రైతులకు చుట్టం లాంటిదని రైతులు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారద సూచించారు. శనివారం వర్ధన్నపేట మండలం ల్యాబర్తి, నల్లబెల్లి గ్రామాల భూభారతి సదస్సులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై భూ సమస్యలపై రైతులు చేసుకొన్న దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ అన్నారు. ప్రజాకోణంలో రూపొందించబడిన





భూభారతి చట్టంపై ప్రజల్లో విస్తృతస్థాయిలో అవగాహన కల్పించడంతోపాటు భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటిని సత్వరం పరిష్కరిస్తానన్నారు.రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో సమగ్రమైన అధ్యయనంతో తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని క్షేత్రస్థాయికి సమర్థవంతంగా తీసుకుపోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తహసీల్దార్ విజయ సాగర్, రెవెన్యూ అధికారులు. పాల్గొన్నారు.అనంతరం ల్యాబర్తి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, పౌరసరఫరాల జిల్లా మేనేజరు సంధ్యారాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ లో ఒయాసిస్ జనని యాత్ర ప్రారంభం




వరంగల్ , మే 10, మేజర్ న్యూస్ సూర్య: మాతృత్వం పట్ల గౌరవానికి ప్రతీకగా, సంతాన సాఫల్యంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఒయాసిస్ ఫెర్టిలిటీ సంస్థ 'ఒయాసిస్ జనని యాత్ర' పేరుతో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. మాతృమాసాన్ని పురస్కరించుకొని మే నెలలో 30 రోజుల పాటు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని 30 పట్టణాల్లో ఈ యాత్రను నిర్వహించనున్నారు హన్మకొండలో ఈ కార్యక్రమాన్ని ఒయాసిస్ ఫెర్టిలిటీ సైంటిఫిక్ హెడ్ డాక్టర్ కృష్ణ చైతన్య ఎం, రీజినల్ మెడికల్ హెడ్ డాక్టర్ జలగం కావ్య రావు లు ఇతర ప్రముఖులతో కలిసి ప్రారంభించారు.తెలంగాణలో సంతానోత్పత్తి రేటు 1.5కి పడిపోవడం, 2.1 భర్తీ పరిమితిని తక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. వంధ్యత్వం వంటి సమస్యలు విస్తరిస్తున్నా, అవి ఇంకా ప్రజారోగ్య సమస్యగా గుర్తింపు పొందడం లేదు.ఈ నేపథ్యంలో, అధునాతన సదుపాయాలతో కూడిన మొబైల్ ఫెర్టిలిటీ క్లినిక్ను ఏర్పాటు చేసి, రెండవ, మూడవ శ్రేణి పట్టణాల్లో ఉచిత వైద్య సేవలు అందించనున్నారు. మహిళలకు ఉచిత ఏఎంహెచ్, హీమోగ్లోబిన్ టెస్టులు, పురుషులకు ఉచిత వీర్య విశ్లేషణలు అందించనున్నారు. అంతేకాక, వంధ్యత్వంపై ఇంటరాక్టివ్ సెషన్లు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.డాక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ, ''జీవనశైలిలో మార్పులు, ఆలస్యమైన గర్భధారణ నిర్ణయాలు యువతలో సంతాన సమస్యలను పెంచుతున్నాయి. ఈ యాత్ర ద్వారా సైన్స్ ఆధారిత సమాచారం ప్రజలకు అందిస్తూ, నిపుణుల సేవలను తక్కువ సదుపాయాలున్న ప్రాంతాలకూ తీసుకెళ్లాలన్నదే మా లక్ష్యం'' అని పేర్కొన్నారు.డాక్టర్ కావ్య రావు మాట్లాడుతూ, ''సంతానలేమి ఇప్పుడు కేవలం వైద్య సమస్య మాత్రమే కాదు. జీవనశైలి, ఒత్తిడి, ఆహార అలవాట్లు, పీసీఓడీ వంటి అంశాలతో కూడా ముడిపడి ఉంది. శీఘ్ర నిర్ధారణ, సమయానుకూల చికిత్స కీలకమైనవే. అందుకే ఈ కార్యక్రమం వినూత్నంగా, అవసరమైన వైపు దృష్టి పెట్టింది'' అన్నారు.ఈ కార్యక్రమానికి డబ్ల్యూ ఓ జి ఎస్ అధ్యక్షురాలు డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ అంజని దేవి, డాక్టర్ గ్లోరీ డేవిడ్, డాక్టర్ రమ్య, డాక్టర్ స్ఫూర్తి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారంతా ఈ అవకాశాన్ని ప్రజలకు ఉపయోగపడేలా మార్చడానికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు.చివరిగా, ''ఇది కేవలం చికిత్సే కాదు, సంతానాన్ని ఆశించే ప్రతి దంపతికి నమ్మకాన్ని, మద్దతును అందించే యాత్ర'' అని డాక్టర్ చైతన్య చెప్పారు. ''ఒయాసిస్ ఫెర్టిలిటీ చేతులలో మీరు సురక్షితంగా ఉన్నారు – జనని యాత్రతో మీ ఆశలకు ఆరంభం ఇవ్వండి'' అని పేర్కొన్నారు.

# పంచముఖిలో ఘనంగా శని త్రయోదశి పూజలు

### 11 రోజుల ఏకాదశ దిన దీక్షలు స్వీకరించిన హనుమాన్ భక్తులు



గీసుగొండ మే10 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని కొనయమాకుల గ్రామం వద్ద వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి పక్కన ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు,అర్చనలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపూడి అయ్యప్ప శర్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని త్రయోదశి శనికి అత్యంత ప్రీతికరమైన రోజని,ఆ రోజున శనికి చేసే పూజలు, ప్రార్థనల వల్ల ఊహించని శుభ ఫలితాలు కలుగుతాయని ఆలయ అర్చకులు జాగర్లపూడి అయ్యప్ప శర్మ తెలిపారు.శని దోషాల నుంచి చాలా వరకు విముక్తి కలుగుతుందన్నారు.శని బాధిత రాశులైన మేషం, సింహం, కన్య, ధనుస్సు,కుంభం,మీన రాశులవరకు శని త్రయోదశి మంచిరోజన్నారు. గ్రహ సంచారంలో ఏలిన్నాటి శని,అష్టమ శని, అర్ధాష్టమ శని అనుభవిస్తున్న వారితో పాటు శని దశ, శని అంతర్దశ జరుగుతున్నవారు కూడా శనిని పూజించడం, ధ్యానించడం మంచిదని వారు చెబుతున్నారు.కాగా హనుమాన్ స్వాములు 11 రోజుల ఏకాదశ దిన దీక్షలకు హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మాలా ధారణ స్వీకరించినట్లు ఆలయ చైర్మన్ సీతా ఆనంద్ సా తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల్లో తూకంలో మోసం




### ఎలక్ట్రిక్ కాంటాలకు బదులు గొలుసు కంటాలు వాడుతున్న నిర్వాహకులు

### ప్రారంభోత్సవాలు ఎలక్ట్రానిక్ కాంటాలతో ఉపయోగించేది మాత్రం గొలుసు కాంటాలు

### ఒక్కో బస్తాకు రెండు కిలోలకు పైగా రైతులకు నష్టం

### కొనుగోలు కేంద్రాల్లో అలంకారప్రాయంగా ఎలక్ట్రిక్ కాంటాలు

### ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కరువు

### ఎలక్ట్రిక్ కాంటాలు ఉపయోగించాలం టున్న రైతులు



గణపురం మే10 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముందస్తు ప్రణాళికతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి కొనుగోలు కేంద్రానికి ఎలక్ట్రిక్ కాంటాలను అందజేసినప్పటికీ నిర్వహకులు మాత్రం తమకు ఇష్టం వచ్చిన రీతిలో గొలుసు కాంటాలు ఉపయోగిస్తూ రైతులకు కుచ్చు టోపి వేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను మండల వ్యాప్తంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఆ సమయంలో ఎలక్ట్రిక్ కాంటాలు మాత్రమే కనిపించాయి. అనంతరం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఎలక్ట్రిక్ కాంటాలను కొనుగోలు కేంద్రాల్లోనే అలంకారప్రాయంగా పెట్టి గొలుసు కాంటాలతో ధాన్యం తూకం వేస్తున్నారు. దీంతో రైతులకు రెండు కిలోలకు పైగా షాటేజీ రావడంతో పాటు భారీగా నష్టం వాటిల్లుతుంది. అన్ని కొనుగోలు కేంద్రాల్లో గొలుసు కాంటాలు ఉపయోగిస్తున్నా అధికార యంత్రాంగం మాత్రం చోద్యం చూస్తున్నారు. మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఎలక్ట్రిక్ కాంటాలు ఉపయోగించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.





## బాధిత కుటుంబానికి పరపతి సంఘం ఆర్థికసాయం

స్టేషన్ ఘనపూర్, మే10,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి పరపతి సహకార సంఘం కమిటీ సభ్యుడు తాటికొండ రాజయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు.సందర్భంగా శనివారం అభివృద్ధి పరపతి సహకార సంఘం కమిటి సభ్యులు తాడికొండ రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి రు 5000 లు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజయ్య దళిత సంఘాలతో కలిసి పోరాటంలో చురుగ్గా పాల్గొనే వారని పేర్కొన్నారు. అందరితో కలివిడిగా మెదిలి మంచి పేరు తెచ్చుకొని ప్రజల్లో నిలిచారన్నారు.ఆయన లేని లోటు తీరనిదన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కలకోలయాదగిరి, ప్రధాన కార్యదర్శి పెసరు సారయ్య, కలకోల రాజబాబు, గుర్రం కుమార్, నీల నరసింహులు, ఆరోగ్యం, ఎస్.ప్రవీణ్ , బి.అశోక్, బి.గిరి, పొదల రవి తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



హసన్పర్తి, మే10, మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ వంగపహాడ్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలం అనిల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుచున్నాడు. శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అనిల్ రెడ్డి నివాసంలో కలిసి అతన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తంగెళ్ళపల్లి తిరుపతి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మరెడ్డి, మాజీ సర్పంచ్ మదన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, గౌర్రె కిరణ్, శ్రీపాద సతీష్, శ్రీరాం, తోకల జగన్, వీసం సురేందర్ రెడ్డి, చంటి రెడ్డి, జన్ను రవీందర్, భగత్, శ్రీను, యూత్ నాయకులు సౌరం చరణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి కాడెద్దు మృతి బోరున వినిపిస్తున్న రైతు



రాయపర్తి మే 10 మేజర్ న్యూస్ సూర్య: పిడుగు పడి కాడెద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని మహబూబ్నగర్ గ్రామంలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మహబూబ్నగర్ గ్రామానికి చెందిన ఎలుక పెల్లి యాకయ్య అనే రైతు తనకు ఉన్నటువంటి ఎద్దులను శనివారం సాయంత్రం చెట్టు కింద కట్టివేసి తన పనులు చూసుకుంటున్నాడు ఈ క్రమంలో శనివారం సాయంత్రం ఒక్కసారిగా ఈదురు గాలులు వర్షంతో పాటు పిడుగు పడగా చెట్టు కింద ఉన్న కాడెద్దు అక్కడికక్కడే మృతి చెందింది దీంతో రైతు యాకయ్య మృతి చెందిన ఎద్దు పై పడి బోరున వినిపించారు యాకయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రేమ వివాహం చేసుకున్నారని కత్తులతో దాడి ఇద్దరికీ తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలింపు

### చెల్పూర్ లో సంచలనం రేపిన ఘటన



గణపురం రూరల్ మే 10 మేజర్ న్యూస్ సూర్య: ప్రేమ వివాహం చేసుకున్నారనే కోపంతో సొంత చెల్లెలిపై అన్న దాడి చేసిన ఘటన చెల్పూర్ లో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం చెల్పూర్ గ్రామానికి చెందిన చింతకింది రాజయ్య కూతురు జ్యోతిని ఆరు నెలల క్రితం ఇదే గ్రామానికి చెందిన తవటం ప్రశాంత్ ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పటినుండి ప్రశాంత్ జ్యోతిలపై జ్యోతి అన్న చింతకిందిసాయికోపం పెంచుకొని పక్క ప్రణాళికతో కత్తి తో ప్రశాంత్ తల్లి లక్ష్మి భార్య జ్యోతి లపై కత్తితో దాడి చేయడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న గణపురం ఎస్ఐ రేఖ అశోక్ సంఘటన స్థలానికి చేరుకొని గా యపడ్డ ఇద్దరినీ ఆస్పత్రికి గాయపడ్డ వారిలో ప్రశాంత్ తల్లి లక్ష్మి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. లక్ష్మిని వరంగల్ ఎంజీ ఎం ఆసుపత్రికి తరలించగా జ్యోతి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. దాడి సమయంలో చింతకింది సాయి తో పాటు మరికొంద రున్నట్లు సమాచారం. సినిమా పక్కిలో దాడి జరగడంతో ఈ ఘటన చెల్పూర్ లో సంచలనం రేపింది. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం



## రాఘవాపూర్ లో సీసీ కెమెరాలపై అవగాహన సదస్సు

## టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్

టేకుమట్ల మే 10 మేజర్ న్యూస్ సూర్య : ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని ప్రతి గ్రామంలో నిఘా నేత్రాల ( సీసీ కెమెరాల ) తో నేరాల ను త్వరితగతిన చేదించి అరికట్టవచ్చని టేకుమట్ల ఎస్ ఐ దాసరి సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో సీసీ కెమెరాల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన సదస్సు అనంతరం గ్రామంలోని ప్రజాప్రతినిధులు వ్యాపారవేత్తలు స్వచ్ఛందంగా 50వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అనంతరం ఎస్ఐ దాసరి సుధాకర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో గ్రామీణ ప్రాంతాలలో అనేక చోట్ల దొంగతనాలు, అవాంఛనీయ సంఘటనలు, సంభవిస్తున్నాయని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన గ్రామంలో ఎలాంటి దొంగతనం కానీ, అవాంఛనీయ సంఘటన గాని సంభవించితే సీసీ కెమెరాల ద్వారా గుర్తించవచ్చని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని, అపరిచిత వ్యక్తులు గ్రామంలో సంచరించినట్లయితే పోలీసు శాఖకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులకు సహకరించి, అవాంఛనీయ సంఘటనలో పాల్పంచుకుంటే చట్టం పరిధిలో శిక్షలు తప్పవు అని టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ




మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండ రఘూత్తం రెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ వెంకటేష్, గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాంచారమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎస్ఐ సతీష్



## మంత్రి సీతక్క, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## రానుండడంతో ముందస్తు జాగ్రత్తలు

వెంకటాపూర్(రామప్ప) మే 10 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామానుజాపూర్ గ్రామ సమీపంలోని పంట పొలాల మధ్య ఉన్న ఎరుకల నాంచారమ్మ ఆలయంలో ఈనెల 12 నుండి వారం రోజులపాటు జాతర జరగనుండగా శనివారం ఎస్సై జక్కుల సతీష్,ట్రైనీ ఎస్సై జగదీశ్వర్ రెడ్డిలు జాతర ఏర్పాట్లను పరిశీలించారు.జాతరకు మంత్రి సీతక్కతో పాటు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావులు వచ్చే అవకాశాలు ఉండడంతో ముందు జాగ్రత్తగా ఆలయ పరిసరాలను పోలీసులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్సై జక్కుల సతీష్ మాట్లాడుతూ. జాతరకు తరలివచ్చే భక్తుల కోసం అన్ని సౌకర్యాలను కల్పించాలని ఉత్సవ కమిటీ చైర్మన్,తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజుకు సూచించారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.

భక్తిశ్రద్ధలతో నాంచారమ్మ జాతరను జరుపుకోవాలని, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు ములుగు జిల్లా అధ్యక్షుడు, కేతిరి బిక్షపతి,ఉత్సవ కమిటీ డైరెక్టర్లు పల్లకొండ భాస్కర్,కోనేటి రాజు, కూతాటి శ్రీనివాస్,బండి మహేష్, దేవర్ల సతీష్,దేవర్ల పరమేష్,రైతులు చిర్ర గణేష్,రామకృష్ణ తదితరులున్నారు.

## అనారోగ్య కారణవల్ల

## ఫీల్ అసిస్టెంట్ తూటి మాణిక్యం మృతి



నర్సింహులపేట మే 10 సూర్య మేజర్ న్యూస్. అనారోగ్య కారణ వల్ల ఫీల్ అసిస్టెంట్ తూటి మాణిక్యం మృతి. శనివారం మండల కేంద్రానికి చెందిన ఫీల్ అసిస్టెంట్ మాణిక్యం మృతి చెందారు. వారి తోటి సహోదరులు గ్రామీణ ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్ తోడి మాణిక్యం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. జోహార్ తోడి మాణిక్యం అన్నకు జోహార్ జోహార్ నిదానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో,టెక్నికల్ అసిస్టెంట్, బొజ్జన్నపేట ఫీల్ అసిస్టెంట్ రాములు,వివిధ గ్రామాల ఫీల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సిబిల్ స్కోర్ తో సంబంధం

## లేకుండా లోన్లు మంజూరు చేయాలి



జఫర్ గడ్, మే 10 మేజర్ న్యూస్ సూర్య: సిబిల్ స్కోర్ తో పని లేకుండా రాజీవ్ యువ వి కాసం లోన్స్ మంజూరు చేయా లని మహాజన ప్రజా పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జెట్టి రవికుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడు తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజీవ్ యువ వికాసం లోన్లు మంజూరు చేసి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపు కోవాలని నిరుద్యోగ యువకులు పది పదమూడు సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు కనీస ఉపాధి కల్పించలేని ప్రభుత్వాలు ప్రజల మనగడకై పని చేస్తున్నాయా లేక షో కేసు బొమ్మలా జరిగే తంతును తిలకిస్తున్నాయా. రేపు రానున్న రోజుల్లో ప్రభుత్వ పెద్దలను కూడా సిబిల్ స్కోర్ చూసే ప్రజలు ఎన్నుకోవాల్సిన రోజులు కూడా దగ్గర లోనే ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరిస్తూ సిబిల్ స్కోర్ అవసర నిమిత్తం లేకుండా రాజీవ్ యువ వికాసం లోన్స్ అర్హులైన ప్రతి ఒక్కరికీ మంజూరు చేసి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని లేని పక్షంలో యువతతో కలిసి ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాం తెలిపారు.

## ప్రధాన రహదారిపై ఇసుక లారీలను నిలిపివేయాలి

## ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసచారి



మంగపేట, మే 10, సూర్య (మేజర్ న్యూస్): మంగపేట మండలంలో ఇసుక లారీల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎన్ హెచ్ ఆర్ సి. ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి శనివారం ఒక ప్రకటన తెలిపారు. ఇసుక లారీల వల్ల పశువులు సైతం ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నాయని అన్నారు. అంతేకాకుండా ప్రధాన రహదారి సైతం ఇసుక లారీల వల్ల అధ్వాన్నంగా మారాయని తెలిపారు. వెంటనే ఇసుక లారీలను సంబంధిత అధికారులు చొరవ తీసుకుని నిలిపివేయాలని కోరారు.

# బిఆర్ఎస్ సోషల్ మీడియా అబద్దాలు ప్రచారం చేస్తోంది

**ప్రతి పక్షాల అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలి**

**అత్యతశక్తి వంతమైన ప్రచార సాధనం సోషల్ మీడియా**

**పార్టీ కొరకు కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది**

**ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్, మే10,మేజర్ న్యూస్(సూర్య):అత్యంత వేగంగా సమాచార సేకరణకు సోషల్ మీడియా ఆయుధంగా మారిందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారంస్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా సమావేశానికి ఎంపీ కడియం కావ్య టీపిసిసి సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నె సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం





సోషల్ మీడియా సమన్వయకర్తలదే ముఖ్య పాత్ర ఉంటుందన్నారు. ఫేస్ బుక్, ఎక్స్, ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు ప్రతిపక్షాల ద్వారా కలిగిన, కలుగుతున్న కష్టాలను, నష్టాలను వివరించాలన్నారు. ప్రతిపక్షాల అసత్య ప్రచాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. తన 30ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రజలకు సేవలందిస్తూ మచ్చలేని నాయకుడిగా పేరున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అసూయతో కొందరు పని లేని వ్యక్తులు అసత్యాలు ప్రచారాలు చేయాలని చూస్తున్నారన్నారు. కానీ వాటిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని 15 ఏళ్లుగా మా కడియం కుటుంబం వెన్నంటే ఉండి నిస్వార్ధంగా పనిచేస్తున్న సోషల్ మీడియా వారియర్స్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే ఎమ్మెల్యే కడియం శ్రీహరి ద్యేయమని పేర్కొన్నారు. 800 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలియజేసారు. కడియం శ్రీహరి కుటుంబ సభ్యుల గురించి ప్రతి ఒక్కరికి తెలుసని అన్నారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రస్తుతం వార్త ప్రసార సాధనాలతో అవసరం లేకుండా ప్రపంచంలో ఎక్కడ ఎం జరిగిన సోషల్ మీడియా ద్వారా క్షణాలలో తెలిసిపోతుందని అన్నారు. అందుకే సోషల్ మీడియా అత్యంత శక్తివంతమైన సాధనంగా మారిందని తెలిపారు. ప్రస్తుతం యువత సోషల్ మీడియాకు అడిక్ట్ అయిపోయారని అన్నారు. రాజకీయ రంగంలో సైతం సోషల్ మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తోందని వెల్లడించారు. అందుకే కొన్ని రాజకీయ పార్టీలు సోషల్ మీడియాపై వందల కోట్లు ఖర్చు చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో బిఆరఎస్ పార్టీ అధికారం కోల్పోయాక సోషల్ మీడియాను ఆయుధంగా మార్చుకొని విదేశాలలో కార్యాలయాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యపుప్రచారం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సైతం సోషల్ మీడియాను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అందులో భాగంగానే నేడు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే మెదటి సారిగా నిర్వహించినట్లు వెల్లడించారు. సోషల్ మీడియా వారియర్స్ ను స్థానిక మండల, గ్రామ నాయకులు కలుపుకొని వెళ్లాలని, వారిని ప్రోత్సాహించాలని సూచించారు. స్థానిక నాయకత్వం వారికీ అండగా నిలవాలని తెలిపారు. సోషల్ మీడియా, యువజన కాంగ్రెస్ విభాగలలో అక్టివ్ గా పని చేసే వారికీ ప్రభుత్వ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే ఎజెండా గా ముందుకు వెళదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్, యువజన కాంగ్రెస్ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికున్ని పరామర్శించిన జిల్లా కార్యదర్శి బాల్నె వెంకటు మల్లయ్య

స్టేషన్ ఘనపూర్, మే 10,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం పామునూరు గ్రామానికి చెందిన తాళ్లపల్లి అశోక్ వృత్తిలో భాగంగా శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో మోకు జారి కింద పడడం జరిగింది. స్థానికులు వెంటనే మెరుగైన చికిత్స నిమిత్తం అశోక్ ను జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నె వెంకట మల్లయ్య శనివారం బాధితున్ని పరమార్శించి అతని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.అతని పక్కటె ముకలు విరిగాయని నడుముకు బలమైన గాయ మయిం దని అశోక్ ను వెంటనే వరంగల్ కు గాని హైదరాబాదుగాని తీసుకువెళ్ళమని డాక్టర్ సూచించడం జరిగింది. అనంతరం బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తాళ్లపెల్లి అశోక్ కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. బాధితుని కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,అలాగే ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం గీత కార్మికులందరికి అందించి వారి ప్రాణాలను కాపాడాలని కోరారు. తాటి కార్పొరేషన్ నుంచి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సాయం అందించాలన్నారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేజికేఎస్, జిల్లా నాయకులు నామాల శ్రీనివాస్, మండల అధ్యక్ష కార్యదర్శులు మాచర్ల రఘురాములు, గట్టు రమేష్, టిసిఎస్ అధ్యక్షులు బత్తిని శీను, తాళ్లపల్లి బాబు, తాళ్లపల్లి నర్సయ్య, తాళ్లపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా మారిన బొజ్జన్న చెరువు కట్ట రహదారి



రాయపర్తి, మే 10(మేజర్ న్యూస్ సూర్య):మహబూబ్ నగర్ బోజ్జన్న కుంట చెరువు కట్ట రహదారి పై వాహన ప్రయాణం ప్రమాదకరంగా మారిందని గ్రామస్తులు బాధపడుతు న్నారు. వివరాల్లోకి వెళితే.. రాయపర్తి మండల కేంద్రానికి అతి సమీపంలో ఉండే మహబూబ్ నగర్ గ్రామానికి వెళ్లాలంటే సింగిల్ రోడ్డు కారణంగా, గుంతల మాయమైపోయిన రోడ్డుతో వాహనదారులు భయభయంగానే ప్రయాణిస్తున్నారని తెలుపుతున్నారు. బొజ్జన్న కుంట చెరువు కట్ట సుమారు కిలో కిలోమీటర్ ఉంటుందని,కట్టపై గతంలో సింగిల్ బీడీ రోడ్డు నిర్మించారు.కానీ కాలక్రమేన బిటి రోడ్డు గుంతల మయమైపోయింది. ఇరుకైన కట్టపై రోడ్డు గుంతలుగా ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక వాహనం వెళ్తుంటే మరో వాహనం పక్కనుండి వచ్చే అవకాశం లేకుండా పోయింది. స్కూల్ బస్సులు, డీసీఎంలు, లారీలు వచ్చినప్పుడు పక్కనుండి ద్విచక్ర వాహనం వెళ్లే పరిస్థితి కూడా ఉండడం లేదని గ్రామస్తులు బాధపడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రమాదాలు జరగ ముందే స్పందించి బొజ్జన్న కుంట చెరువు కట్టపై డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



## స్వామివారి అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణం



మంగపేట, మే 10, సూర్య(మేజర్ న్యూస్):రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు హేమాచల కొండపై జరుగుతున్న లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుక లలో భాగంగా శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో అగ్ని ప్రతిష్టా పన, ధ్వజారోహణం మరియు సుదర్శనహోమం కార్యక్రమాలను భద్రాచ లం సీతారామచంద్ర స్వామి ఆలయ అర్చకులు మురళీకృష్ణమాచార్యుల బృందం ఘనంగా జరిపించారు. సాయంత్రం 6 గంటలకు దేవతాహ్వానం బేరిపూజ, బలిహరణ, నివేదన నిర్వహించి, అనంతరం భక్తులకు, తీర్థప్రసా దాలు అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ, ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రం గారి సురేష్ మరియు దేవస్థానం అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బుగులు వెంకటేశ్వరుని వార కళ్యాణం



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్), మే10,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని గుట్టపై గల శ్రీశ్రీశ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం పురస్కరించుకొని శ్రీ స్వామివారివార కళ్యాణం అర్చకుల వేదమంత్రోచ్చరణలనడుమ వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈకార్యక్రమం ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు , ధర్మకర్త మండలి సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ కె. మోహన్ , ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు అన్నప్రసాద దాతలకరిమా బాద్, వరంగల్ వాస్తవ్యులు రచ్చ శ్రీకాంత్ దీప్తి దంపతులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో బిహార్ హమాలి మృతి



వర్ధన్నపేట, మే 10 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట పట్టణ పరిధిలోని కోనాపు రంలో శనివారం సాయంత్రం పిడుగు పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వర్ధన్న పేట పిఎసిఎస్ ఆధ్వర్యంలో కోనాపురంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమలిగా పని చేస్తున్న బిహార్కు చెందిన బిట్టువిండ్ (31) శనివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వ రం మరియడంతో చెట్టు కిందకు వెళ్లాడు. కొద్దిసేపటికి హట్టత్తుగా సమీపంలో పిడుగు పడడంతో బిట్టువిండ్ అక్కడికక్క డే మృతి చెందాడు. బిట్టువిండ్ స్వస్థలం బిహార్ రాష్ట్రంలోని నల్లందకు చెందినవా డుగా గుర్తిం చారు. బిట్టువిండ్ గత కాలంగా వర్ధన్నపేట పట్టణంలోని రైస్ మిల్లులలో హమలి పనులు చేస్తు జీవనం సాగిస్తున్నాడు. దాన్యం కోనుగోలు కేంద్రా లు ప్రారంభం అయిన నాటి నుండి కోనా పురంలోని దాన్యం కోనుగో లు కేంద్రంలో హమలిగా పని చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

### మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే నాగరాజ్...

పిడుగుపాటుతో మృతి చెందిన బిహార్ హమాలి బిట్టువిండ్ మృతదేహాన్ని శనివారం రాత్రి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ సందర్శించారు. మృత ని బంధువులకు రూ. 15వేల ఆర్థిక సహాయం అందించారు. మృత దిని కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదుకుంటమని హమీ ఇచ్చారు.

### పిడుగు పాటుకు విద్యార్థి అస్వస్థత





వర్ధన్నపేట పట్టణ ప రిధిలోని ధాన్యం కొను గోలు కేంద్రంలో ధా న్యం విక్రయించడాని కోనుగోలు కేంద్రం సమీపంలో దాన్యం ఆ రబోసి కుప్పలు చేశా రు. శనివారం సాయం త్రం ఉరుములు మేరుపులు వస్తుండడంతో రైతు మీదుకొండ తిరిపతికి సంబందించి దాన్యం కుప్పలపై తాటిపత్రిలు పరిచిందుకు తిరిపతి వద్ద పాలేరుగా పని చేస్తున్న వెంకటేశ్వర తండకు మూడవత్ వెంకన్న కుమారుడు గణేష్ పరిధాన్యం కుప్పవద్ద కవర్లు లావి అవి లేవకుండా రాళ్ల బరువుగా పెడుతుండడంతో హట్టత్తుగా మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమై మెరుపులతో విద్యార్థి గణేష్ సమీప దూరంలో పిడుగు పడడంతో ఒక్కసారిగా భయందోళనకు గురై వ మాడవత్ గణేష్ అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే స్థానికులు ప్రయివేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మూడవత్ గణేష్ ఇటీవలే పదో తరగతి పాసయ్యాడు.

# 20 వేల ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



మంగపేట, మే 10, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలంలోని నర్సింహసాగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెల్లి కుమార్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా శనివారం జరిగిన దశదినక ర్మలకు బిఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు హాజరై మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పంపిణీ చేసిన 20 వేల రూపాయిలను ఆర్థిక సహాయంగా అందజేశారు. కార్యక్రమంలో మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, పి ఏ సి ఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, తుమ్మ మల్లారెడ్డి ,జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, ములుగు జిల్లా బిఆర్ టియు అధ్యక్షులు ఎస్ కె కూర్బాన్ ఆలీ, మేడారం మాజీ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్, మండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి, తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు యాగ్గడి అర్జున్, మండల యూత్ నాయకులు గౌని రమేష్, మండల నాయకులు పూజారి శ్రీనివాస్, దంతానపల్లి నరేందర్, అల్లే జనార్ధన్ , మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, మరియు నాయకులు లవణ్ కుమార్ పోగు ఆదినారాయణ, అంతటి వెంకటేష్, జిగట శ్రీనివాస్, పూజారి సతీష్, నైనారాపు కేశవులు, కంద్ర వెంకటేశ్వర్లు, రేసు కుమార్, ఎంబటి సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలో మరిచిపోయిన బ్యాగులను కాజీపేట పోలీసుల సహాయంతో సదరు వ్యక్తికి అందజేసిన ఆటో డ్రైవర్

కాజీపేట మే 10 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలం ఫాతిమా నగర్ దగ్గర పస్రా ప్రాంతానికి చెందిన దీపక్ శ్రీరామ్ (16) అనే వ్యక్తి టిఎస్ 03 యూబీ 8318 నంబర్ గల ఆటో ఎక్కి హనుమకొండ బస్టాండ్ దగ్గర తన వెంట తెచ్చుకున్న బ్యాగులను ఆటోలో మరచిపోయి దిగి వెళ్ళిపోయారు. ఇది గమనించని ఆటో డ్రైవర్ జగదీశ్వర్ తిరిగి ఫాతిమా నగర్ ఆటో అడ్డాకు చేరుకొని చూడగా తన ఆటోలో బ్యాగులు ఉన్నాయి. ఈ విషయాన్ని ఫాతిమా నగర్ లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ భూక్య గణేష్ కు విషయాన్ని చెప్పగా, వెంటనే ఈ విషయాన్ని కాజీపేట ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రావెళ్ల రామారావు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఎస్సై రామారావు హనుమకొండ చౌరస్తాలో ఎవరైనా వ్యక్తులు బ్యాగు పోయినట్లు విచారిస్తున్నారేమో అని ఎంక్వయిరీ చేయించి, ఆటోలో బ్యాగు పోగొట్టుకున్న వ్యక్తిని పట్టుకుని ఫాతిమా నగర్ కి పిలిపించి సదరు వ్యక్తికి తన బ్యాగును అందులో ఉన్న సామాన్లను చూపించు ఆటో డ్రైవర్ జగదీశ్వర్ చేతుల మీదుగా అందజేయించి, తన నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ జగదీష్ ను తక్షణమే స్పందించిన కానిస్టేబుల్ భూక్య గణేష్ను కాజీపేట ఎస్ ఐ రావెళ్ల రామారావు అభినందించారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన తహసీల్దార్ ఎర్రయ్య..



కేసముద్రం, మే 10 ,మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని కాట్రపల్లి, ఉప్పరపల్లి,మహమ్మద్ పట్నం,కల్వల,తాళ్లపూస పల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు శనివారం కేసముద్రం మండల తహసీల్దార్ రాగం ఎర్రయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాగం ఎర్రయ్య మాట్లాడుతూ.. శనివారం కొనుగోలు కేంద్రాల నుంచి 22 లారీలు, 6 ట్రాక్టర్ల ధాన్యాన్ని మిల్లులకు తరలించినట్లు తెలిపారు. మండలంలోని 13 మిల్లులకు వివిధ మండలాల నుంచి శనివారం 53 లారీల ధాన్యం వచ్చిందన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, సిబ్బందికి, రైతులకు తహసీల్దార్ రాగం ఎర్రయ్య పలు సూచనలు చేశారు.

## సదానందంకు ప్రథమ బహుమతి...





మహబూబాబాద్ మే 10 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు లో జరిగిన ప్రగతి చక్ర త్రైమాసిక అవార్డు ప్రధానోత్సవం లో వరంగల్ రీజియన్ సేవ్డ్ ఆయిల్ విభాగంలో మహబూబాబాద్ డిపో డ్రైవర్ బి. సదానందం(ఇ - 214565) ప్రథమ బహుమతి రీజనల్ మేనేజర్ విజయ బాను చేతుల మీద తీసుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం. శివ ప్రసాద్ మహబూబాబాద్ డిపో టి ఐ 2 శ్రీనివాస్, ఎం ఎఫ్ పాపిరెడ్డి, ఎస్ డి ఐ వెంకన్న,ఎస్ డబ్ల్యూ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫెయిల్ కావడంతో... మనస్థాపం చెంది యువకుడు ఆత్మహత్య....



కేసముద్రం,మే 10 ,మేజర్ న్యూస్ (సూర్య): డిగ్రీ ఫెయిల్ కావడంతో మనస్థాపం చెంది జాటోత్ మోహన్ (22) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అవుసలి తండాలో చోటుచేసుకుంది.ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భూక్యారాం తండ పరిది లోని అవుసలి తండకు చెందిన మృతుడు జాటోత్ మోహన్ డిగ్రీ వరకు చదివి కొన్ని సబ్జెక్టులు పాస్ కాకపోవడంతో మనస్థాపం చెంది ఈనెల 6వ తేదీన క్రిమిసంహారకమందు సేవించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన మోహన్ ను చికిత్స నిమిత్తం హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడు తండ్రి వాల్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

## ధాన్యం తరలింపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న అధికారులు





**- రహదారులపై ఖాళీగా వెలుతున్న లారీలు,ట్రాక్టర్లను కొనుగోలు కేంద్రాలకు తరలింపు**

**రైతులు సహకరించాలని కోరుతున్న అధికారులు**

మరిపెడ,మే10,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్ష భావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిలువ ఉన్న ధాన్యాన్ని తరలించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ ఆదేశాలతో మరిపెడ మండల పరిధిలోని ఐకెపి,సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిలువ ఉన్న ధాన్యం బస్తాలను తరలించడానికి గత కొద్ది రోజులుగా రెవెన్యూ శాఖ అధికారి మరిపెడ తాసిల్దార్ దొడ్డారపు సైదులు ఆధ్వర్యంలో రోడ్డు ట్రాన్స్ పోర్ట్,పోలీస్ అధికారుల సహకారంతో రహదారులపై ఖాళీగా తిరుగుతున్న లారీలు,ట్రాక్టర్లు వంటి వాహనాలను సమీకరించి,ఇప్పటివరకు 50 వేల క్వింటాళ్ల దాన్యం బస్తాలను మిల్లులకు తరలించారు.సన్న ధాన్యాన్ని అభయపాలెం గ్రామంలోని రైస్ మిల్లుకు,దొడ్డు ధాన్యాన్ని తొర్రూరు లోని రైస్ మిల్లుకు తరలిస్తున్నారు.ఈ సందర్భంగా మరిపెడ తాసిల్దార్ సైదులు మాట్లాడుతూ ఇప్పటికే మండల పరిధిలోని సొసైటీ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 16 ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి 50 వేల క్వింటాళ్ల,లక్ష ఇరువై వేల ధాన్యం బస్తాలను ప్రభుత్వం అనుమతి ఇచ్చిన రైస్ మిల్లులకు తరలించామని, రెండు మూడు రోజుల్లోనే మిగిలిన ధాన్యం తరలింపు పూర్తి చేస్తామని రైతులు సహకరించాలని వర్షాలు వస్తే ధాన్యాన్ని కాపాడుకునేందుకు పట్టాలు సిద్ధంగా ఉంచుకోవాలని వారు కోరారు.

### సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి.





కురవి మే 10,మేజర్ న్యూస్ (సూర్య ) సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి పిలుపునిచ్చారు.

బలపాల గ్రామ శాఖ సమావేశం రామగోని రవి అధ్యక్షతన శుక్రవారం రాత్రి జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి విజయసారథి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో పరిపాలన చేస్తున్న బిజెపి పార్టీ నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించడంలో, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెంది, రాజ్యాంగ మూల సూత్రాలకు విఘాతం కలిగిస్తూ ప్రజలలో భావోద్రేకాలను రెచ్చగొడుతూ మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను ప్రతిశీల శక్తుల ఐక్యమై ఎదురుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం బలపాల గ్రామ శాఖ కార్యదర్శిగా రామగోని రవి ,సహాయ కార్యదర్శిగా బత్తుల వెంకటేశ్వర్లను ఏడుగురితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు ,మండల కార్యదర్శి కరణం రాజన్న, కన్నోజు వెంకట నారాయణ, రేపాకుల ఉపేందర్, కన్నోజు అశోక్ , దేవయ్య పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అవకాశం కల్పించాలి

## ఇస్లావత్ సుందర్ నాయక్



నెల్లికుదురు మే 10 మేజర్ న్యూస్ (సూర్య) పార్టీలో మొదటి నుంచిపార్టీ కోసం శ్రమించిన తనకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అవకాశం కల్పించాలని ఇస్లావత్ సుందర్ నాయక్ అన్నారు.శనివారంమండల కేంద్రంలో సూర్యప్రతినిధితో సుందర్ నాయక్ మాట్లాడుతూ వచ్చే రెండు మూడు రోజులలో పార్టీఅదిష్టానం పిలుపుమేరకు ముఖ్య నేతలసమావేశం జరగబోతున్నందున ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్,డిసిసి అధ్యక్షులుబరత్ చంద్రారెడ్డికి మర్యాదపూర్వకంగా విన్నవించుకుంటూగతంలో 1999 నుండి2004 వరకుఉమ్మడి వావిలాలకు వార్డు మెంబర్ జాయింట్ చెక్ పవర్ గా పనిచేయడం జరిగిందని,2008వ సంవత్సరంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాకొనసాగడం జరిగిందని,2010 సంవత్సరం నుండి 2018 వరకురెండు దఫాలుగానెల్లికుదురు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులుగా కొనసాగడం జరిగిందని,2019లో ఎంపీటీసీగాపోటీ చేసిస్వల్ప మెజారిటీతో ఓడిపోవడం జరిగిందనిఅన్నారు.2020లోతిరిగి శ్రీరామగిరిసొసైటీ ఎలక్షన్లోడైరెక్టర్ గానిలబడి రెండు ఓట్లతోఓడిపోవడం జరిగిందని,తన పనితనాన్ని గుర్తించిమండల పార్టీఅధ్యక్షులుగాఅవకాశం కల్పించాలని కోరారు.

# ధాన్యం కొనుగోలు తరలింపులో ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలుచేపట్టాలి



### ప్రణాళిక ప్రకారంకొనుగోలు చేసినధాన్యం తరలింపు

### తహసిల్దార్ రాజు

నెల్లికుదురు మే 10 మేజర్ న్యూస్ (సూర్య)ధాన్యం కొనుగోలు తరలింపులో ఎలాంటిఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రణాళిక ప్రకారంధాన్యం తరలిస్తున్నట్టుతహసిల్దార్ కోడిచింతల రాజుతెలిపారు.శనివారం మండలవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలుచేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తూ డిమాండ్ కనుగుణంగా ఉన్న కేంద్రాల వద్దకు లారీలను, డీసీఎం తదితర రవాణా సదుపాయాలనుసిద్ధంగా ఉంచుకుంటూ.వేగంగా కొనుగోలు చేసన ధాన్యాన్ని తరలించడం జరుగుతుందని... క్లస్టర్ ఇన్చార్జులు,పిఎసిఎస్ యంత్రాంగంతహసిల్దార్ సూచనలు ఆదేశాల మేరకురైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని తరలించి మళ్లీఅవసరం ఉన్నచోట రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నారని,మండల కేంద్రంతో పాటుకాచికల్ ఎక్స్ రోడ్డు,మునిగలవీడుతదితరకేంద్రాల నుండిధాన్యాన్ని మిల్లులకుతరలిస్తూ తహసిల్దార్ ఎప్పటికప్పుడుకేంద్రాల నిర్వహణ రవాణాచేయు సందర్భంలోసమన్వయం చేస్తూ ఉన్నారని, కలెక్టర్ ఆదేశాల మేరకు తానుప్రత్యేక పర్యవేక్షణ ద్వారా సిబ్బందిని ఏప్పటికప్పుడు సమీక్షిస్తూక్షేత్రస్థాయిలో ధాన్యాన్నితరలించడం కోసం ప్రత్యేకకార్యచరణ చేపట్టడం.జరిగిందనిఅన్నారు.హమాలీలు, రైతులతో సంబంధిత అధికారులుసమన్వయం చేస్తూ మండలంలో ఎలాంటి ఇబ్బందులులేకుండా ధాన్యం తరలించడం జరుగుతుందని, ధాన్యంకొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్స్, గోనే సంచులు,తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, రైతులకు,ఎలాంటి ఇబ్బందులు లేకుండాయంత్రాంగంపకడ్బందీ ఏర్పాట్లను చేసి, పారదర్శకంగా వేగంగాధాన్యం కొనుగోళ్లు చేస్తుందనిఅన్నారు.సహకార శాఖ,వ్యవసాయ, ఐకెపి, ధాన్యం కొనుగోలుకేంద్రాల ఇన్చార్ధులు సంబంధిత సిబ్బంది రైతులతోస్నేహపూర్వకంగా ఉంటూ కొనుగోళ్లు చేస్తున్నారనితెలిపారు

# కిరాణా వర్తక సంఘం నూతన కార్యవర్గానికి సత్కారం....



మహబూబాబాద్ మే 10 మేజర్ న్యూస్(సూర్య)నూతనంగా ఎన్నికైన మహబూబాబాద్ కిరాణా, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులను వాకర్స్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు సోమ రత్నశేఖర్ , కార్యదర్శి కొండ్లె భద్రినాథ్, కోశాధికారి గుండా మధు రెడ్డిలను శాలువలతో ఘనం గా సన్మానించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ క్లబ్ బాద్యులు చౌడవరపు సుధాకర్, పరకాల రవీందర్ రెడ్డి,ఆకుల రాజు లు మాట్లాడుతూ ఇటీవల జరిగిన కిరాణా వర్తక సంఘం నూతన కమిటీ ఎన్నికల్లో విజయం సాధించిన కమిటీకి అభినందనలు,నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన సోమ రత్నశేఖర్ నేతృత్వంలో వర్తకుల సమస్యలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తమ పై నమ్మకంతో ఎన్నికల్లో గెలిపించిన వర్తకులతో పాటు ఇతర ప్రముఖులకు ధన్యవాదాలు తెలిపారు. తమ మూడేళ్ల పదవీ కాలంలో కిరాణా,వర్తక సంఘం అన్ని వర్గాలతో పాటు సామాజిక బాధ్యతగా కార్యక్రమాలకు చేపడుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాఫీ క్లబ్ సభ్యులు డా. బి. వీరన్న, ముల్లంగి మోహన్ రెడ్డి, బోనగిరి గంగాధర్, మాటె కాళీనాథ్, హేమచందర్, ఆకుల శ్రీకాంత్, చిదిరాల శరత్ కుమార్, కొల్లూరి రవికుమార్, ఆరీఫ్, నరెడ్ల రమేష్, శిరంశెట్టి రఘు, రిటైర్డ్ హెచ్ఎం శ్రీరాం రమేష్, జర్నలిస్టు ఫయిజ్, ఎర్రంరెడ్డి సతీష్ రెడ్డి, నూకల సుధీర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సబ్ డివిజన్ లో రౌడీ షీట్ల తొలగింపు





### 28 మంది రౌడీ షీటర్ల పై రౌడీషీట్ ఎత్తివేత... మార్పు కోసమే ఈ ప్రయత్నం -డిఎస్పీ తిరుపతి రావు

మహబూబాబాద్ మే 10 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ డివిజన్ పరిధిలో సత్ప్రవర్తన కలిగి, ప్రశాంతవంతమైన జీవితం గడుపుతున్న 28 మంది రౌడీ షీటర్ల పై రౌడీషీట్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు తొలగించినట్లుగా డిఎస్పీ తిరుపతి రావు శనివారం ప్రకటించారు. మహబూబాబాద్ డివిజన్ పరిధిలో సత్ప్రవర్తన కలిగి వున్న వారి పై రౌడీ షీట్ల తొలగించపు మేళా మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించారు. ఇందులో ప్రశాంవంతమైన జీవితంతో పాటు ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలపాలలో పాల్గోకుండా సాధారణ జీవితాన్ని గడుపుతున్న రౌడీ షీటర్లను గుర్తించి వారి పై రౌడీ షీట్ తొలగించేందుకుగాను జిల్లా పరిధిలో రౌడీషీట్ల తోలగింపు మేళాను ఏర్పాటు చేశారు.అధికారులు నెల రోజుల పాటు కసరత్తు చేసి రౌడీ షీట్లను తొలగించడం జరిగింది.దీని కోసం పరిధిలోని రౌడీషీటర్ల ప్రస్తుత జీవనవిధానంపై సంబంధిత స్టేషన్ అధికారులు క్షేత్ర స్థాయిలో సమీక్షా జరిపి రౌడీషీట్ తొలగింపు జాబితాను రూపొందించారు. ఈ జాబితాను అనుసరించి సత్ప్రవర్తన కలిగిన వారిపై జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ రౌడీ షీట్ తొలగింపు మేళా నిర్వహించారు.ఈ మేళాను ఉద్దేశించి మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా సాధారణ జీవితం గడుపుతున్న వారి పై రౌడీ షీట్లను ఎత్తివేస్తున్నట్టు తెలిపారు.సత్ప్రవర్తన కలిగిన వారి పై రౌడీ షీట్లను ఎత్తివేశామని ఎస్పీ తెలిపినట్లుగా డిఎస్పీ వివరించారు.ఎవరైనా నేరాలకు పాల్పడుతూ, ప్రజా జీవనానికి ఇబ్బంది కలిస్తూ , శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే రౌడీ షీట్లు తెరుస్తామని , అలాంటి వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు.గత కొద్ది కాలంగా రౌడీషీటర్లుగా గుర్తింపబడిన వ్యక్తులు సత్ప్రవర్తనతో జీవితాన్ని కొనసాగిస్తూ ఎలాంటి నేరాలకు పాల్పడకపోవడాన్ని గుర్తించడం జరిగిందని అందుకే ఇలాంటి 28 మంది పై రౌడీషీట్ తొలగింపు చేశామని చెప్పారు. రౌడీషీట్ తొలగించబడిన వ్యక్తులు భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ప్రశాంతవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. అలాగే ఏదైనా ,ఎక్కడైనా నేరం జరిగితే పోలీసులకు సమాచారాన్ని అందించే భాధ్యాతయుతమైన పౌరులుగా వుంటూ పోలీసులకు సమాచారం అందించి,సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అధే విధంగా వీరిని చూసి మిగితా వారిలో కూడా మార్పు రావాలని రౌడీషీట్లను తొలగించాం అని అన్నారు.ముఖ్యంగా హింసతో ఏది సాధించలేమని, ప్రతికార చర్యలతో కాకుండా పరస్పరం చర్చించుకోని సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో టౌన్ సీఐ దేవేందర్, డోర్నకల్ సీఐ రాజేష్, బయ్యారం సీఐ రవి, ఎస్.ఐ తిరుపతి, రూరల్ ఎస్.ఐ దీపిక పాల్గొన్నారు.

## విజన్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి



భీమదేవరపల్లి, మే 10(మేజర్ న్యూస్ సూర్య):కంటి సమస్యలతో బాధపడేవారు శరత్ మాక్స్ విజన్ సెంటర్లను వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, అకాయన్ కార్యదర్శి డా. స్వఫన్ సమంతా సూచించారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఆప్తమాలజీ ఆఫ్ ఇండియా (అకాయన్), శరత్ మాక్స్ విజన్, ములుకనూరు సొసైటీ వారి ఆధ్వర్యంలో శనివారం కంటి సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, డా. స్వఫన్ సమంతా పాల్గొని, దృష్టి రథాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కంటి సమస్యలతో బాధపడే వారికి ఉత్తమ వైద్యం అందించడానికి డాక్టర్లు కృషి చేయాలని కోరారు. సంఘ పరిధిలోని ముల్కనూర్, కొత్తకొండ గ్రామాల్లో ఏర్పాటుచేసిన విజన్ సెంటర్లను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. శరత్ బాబు, డా. సంజన, జివిఎం రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గోపా ఆధ్వర్యంలో ఎస్ఎస్సి, ఇంటర్ మెరిట్ విద్యార్థులకు అవార్డులు

### ప్రతి యేటా పేద విద్యార్థులను ప్రోత్సహిస్తున్న గోపా

### చిర్ర రాజు గౌడ్, గోపా వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి



హసన్‌పర్తి, మే10, మేజర్ న్యూస్ (సూర్య). ఇటీవల విడుదలైన పదవ తరగతి, ఇంటర్మీడియట్లో మెరిట్ సాధించిన వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గౌడ విద్యార్థులను గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) హన్మకొండ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఈ నేల 18వ తేది రోజున హన్మకొండ హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్ నందు అవార్డ్స్ లతో ఘనంగా సత్కరించనున్నట్లు గోపా వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్ తెలిపారు. మార్చి 2025 లో జరిగిన 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులను గుర్తించి వారికి నగదు పారితోషకంతో పాటు మెమంటో ఇచ్చి ఘనంగా సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది విడుదల చేసిన ఫలితాలలో 10వ తరగతి ఫలితాలలో 600 మార్కులకు గాను 550 మార్కులు పైన వచ్చిన విద్యార్థులు, ఇంటర్ రెండవ సంవత్సరం ఫలితాల్లో అన్ని గ్రూపులలో 1000 మార్కులకు గాను 950 మార్కులు పైన సాధించిన విద్యార్థులు మీ మార్కుల మెమో, కులం సర్టిఫికెట్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు హన్మకొండ, నయీమ్ నగర్ లోని మోషన్ జూనియర్ కాలేజీ నందు అప్లికేషన్ ఈ నెల 16 న సాయంత్రం లోపు ఇవ్వగలరు. మిగితా వివరాల కోసం.. 9963417910 సెల్ నెంబర్ కు సంప్రదించగలరని చిర్ర రాజు గౌడ్ తెలియజేశారు.

## ముల్కనూరులో శ్రీ రేణుక ఎల్లమ్మకు బోనాలు



భీమదేవరపల్లి, మే 10(మేజర్ న్యూస్ సూర్య):గీత కార్మికుల ఆరాధ్య దైవం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి శనివారం రాత్రి భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో మహిళలు బోనమెత్తారు. గ్రామంలోని అన్ని కాలనీల నుంచి డప్పు చప్పులతో, శివ సత్తుల పూనకాలతో నృత్యాలు చేస్తూ సమూహాలుగా ఆలయానికి తరలివెళ్లారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ర్యాలీలో మహిళలు, కుల పెద్దలు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణాలర్పించిన వీరజవాన్ మురళీ నాయక్ కు ఘన నివాళులు వెంకట్రాములు.



హనుమకొండ, మే 10, మేజర్ న్యూస్ సూర్య,దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ మురళీ నాయక్ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ఉంటాడని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండా గ్రామానికి చెందిన గిరిజన ముద్దుబిడ్డ వీర జవాన్ మురళీ నాయక్ దేశం కోసం సేవ చేయాలనే తపనతో ఆర్మీలో చేరి తన విద్యుక్త ధర్మాన్ని నిర్వహిస్తూ జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో భారత్- పాక్ వార్ నేపథ్యంలో పాక్ సైనికులతో దేశ రక్షణ కోసం పోరాడి వీర మరణం పొందడం వారి ప్రాణ త్యాగం వెలకట్టలేనిదన్నారు. 25 సంవత్సరాల వయసులోనే మాతృదేశం కోసంపోరాడి ప్రాణాలర్పించడం తెలుగు వారందరికీగర్వ కారణమన్నారు. దేశంకోసం ప్రాణాలు అర్పించిన వీర యోధులను జాతి ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందన్నారు. మురళీ నాయక్ కు ఘన నివాళు లర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వెంకట్రాములు తెలియజేశారు.

**అందాల పోటీలతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు.**

**తాటిపాముల వెంకట్రాములు.**

హైదరాబాదులో శనివారం నుండి ఈ నెల 31 వరకు జరుగుతున్న అందాల పోటీలతో మహిళలకు కార్మికకర్షకులకు ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని బికేయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. పాలకులు అధికారులు ప్రజలకు ఉపయోగపడని కార్యకలాపాల పైన డబ్బులు ,సమయాన్ని వృధా చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేయాలన్నారు.

### అనిల్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



హసన్పర్తి, మే10, మేజర్ న్యూస్ (సూర్య).గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ వంగపహాడ్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలం అనిల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుచున్నాడు. శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అనిల్ రెడ్డి నివాసంలో కలిసి అతన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తంగెళ్ళపల్లి తిరుపతి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ మదన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, గౌరె కిరణ్, శ్రీపాద సతీష్, శ్రీరాం, తోకల జగన్, వీసం సురేందర్ రెడ్డి, చంటి రెడ్డి, జన్ను రవీందర్, భగత్, శ్రీను, యూత్ నాయకులు సౌరం చరణ్ తో పాటు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కన్వీనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర





శాయంపేట, మే 10, మేజర్ న్యూస్ సూర్య : బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ గా నూతనంగా ఎన్నికైన దాసి శ్రావణ్ కుమార్ కు శనివారం భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. కొప్పుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మేకల వెంకన్న జన్మదినం సందర్భంగా అభినందనలు తెలియజేసి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో ఉత్సాహంగా పనిచేస్తున్న శ్రావణ్ కు సోషల్ మీడియా బాధ్యతలను అప్పగించడంతో బాధ్యతలు పెరిగాయని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా ఎండ కట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, నాయకులు గాజె రాజేందర్, మారేపల్లి నందం, సుమన్, మోహన్, శ్యాంసుందర్ రెడ్డి, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన





శాయంపేట, మే 10, మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని కొప్పుల గ్రామంలో కనులపండువగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు కొప్పుల గ్రామ ప్రజలు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మతల్లి వారి ఆశీస్సులు, దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.కొప్పుల గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయమని, కొప్పుల పెద్ద గ్రామమని ఈ గ్రామాభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానన్న ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అనంతరం ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. నీకు కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.